సాక్షి

పశ్చిమగోదావరి

శుక్రవారం | 10 | నవంబర్ | 2023



విద్యా సంస్థల బస్సుల తనిఖీ

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): రవాణా శాఖ అధికారులు గురువారం ఏలూరుతో పాటు జంగారెడ్డిగూడెం, నూజివీడుల్లో బస్సులు తనిఖీ చేశారు. 43 కేసులు నమోదు చేశారు.



మద్ది ఆదాయం రూ.27.21లక్షలు

జంగారెడ్డిగూడెం రూరల్: మద్ది ఆంజనేయ స్వామి దేవస్థానం హుండీ ఆదాయాన్ని గురువారం లెక్కించారు. 40 రోజులకు రూ.27,21,199 ఆదాయం వచ్చింది.



సర్కారు ఆస్పత్రుల్లో ఖరీదైన వైద్యం

పేదలకు ఖరీదైన వైద్యం ప్రభుత్వ ఆస్పత్రుల్లో అందుబాటులోకి తీసుకువచ్చారని మంత్రి కారుమూరి నాగేశ్వరరావు అన్నారు.

2లో ▸

న్యూస్‌రీల్

ప్రశ్నించే తత్వం పవన్‌లో చచ్చిపోయింది



ఆకివీడు సభలో మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కె.లోక్‌నాథం

ఆకివీడు: ప్రశ్నించండి, నిలదీయండి అని రెండు చేతులెత్తి ప్రసంగాలిచ్చే జనసేన నేత పవన్ కళ్యాణ్‌కు ప్రశ్నించే తత్వం చచ్చిపోయిందని సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కె.లోక్‌నాథం విమర్శించారు. కేంద్రంలోని బీజేపీ విధానాలను నిరసిస్తూ నిర్వహిస్తున్న రాష్ట్ర బస్సు యాత్ర గురువారం పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడుకు చేరుకుంది. స్థానిక వెంకయ్య వయ్యేరు వంతెన వద్ద నుంచి పాదయాత్ర నిర్వహించారు. అనంతరం వైఎస్సార్ సెంటర్‌లో జరిగిన సభలో లోక్‌నాథం మాట్లాడుతూ రెండు చేతులూ ఎత్తి ఊగిపోతూ ప్రసంగాలిచ్చే పవన్ ఒక చెయ్యిని టీడీపీకి, మరొకటి బీజేపీకి ఇచ్చేశారని ఎద్దేవా చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తొమ్మిదిన్నర సంవత్సరాల్లో దేశాన్ని అధోగతిపాలు చేసిందని విమర్శించారు. అంబానీ, అదానీ అంటూ మోదీ నిరంతరం జపం చేస్తున్నారని ఆరోపించారు. కార్పొరేట్ సంస్థలకు రెడ్ కార్పెట్ వేసి ఆహ్వానిస్తున్నారన్నారు. కేంద్రం రాష్ట్రానికి ఇచ్చిన హామీలన్నీ అమలుచేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో శ్రామిక మహిళా రాష్ట్ర కార్యదర్శి కె.ధనలక్ష్మి, సీఐటీయూ మండల కార్యదర్శి కె.తవిటినాయుడు, పార్టీ జిల్లా కార్యదర్శి బలరామ్, జేఎన్వీ గోపాలన్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత న్యాయ సాయంపై అవగాహన కల్పించాలి



డీఎన్నార్ లా కళాశాలలో ప్రశంసా పత్రాలు అందిస్తున్న జడ్జి అప్పలస్వామి

సాక్షి, భీమవరం: న్యాయ విద్యనభ్యసించే విద్యార్థులు న్యాయ సేవాధికార సంస్థ ముఖ్య ఉద్దేశమైన లోక్ అదాలత్, ఉచిత న్యాయ సాయం, న్యాయ విజ్ఞాన సదస్సుల ద్వారా కక్షిదారులకు కలిగే ఉపయోగాలను గ్రామాల్లో వివరించాలని భీమవరం సీనియర్ సివిల్ జడ్జి బి.అప్పలస్వామి అన్నారు. భీమవరం డీఎన్నార్ లా కళాశాలలో గురువారం జాతీయ న్యాయ సేవాధికార సంస్థ దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన న్యాయవిజ్ఞాన సదస్సులో మాట్లాడారు. 2022 నవంబర్ నుంచి 2023 అక్టోబర్ వరకు నిర్వహించిన 4 జాతీయ లోక్ అదాలత్‌లు, 2 ప్రత్యేక లోక్ అదాలత్‌ల ద్వారా 619 క్రిమినల్ కేసులు, 155 సివిల్ కేసులు, 145 ప్రి లిటిగేషన్ కేసులు, 2450 బెంచ్ కోర్టు కేసులు రాజీ చేశామని 6 కేసులలో ఉచిత న్యాయ సహాయం అందించగా 73 న్యాయ విజ్ఞాన సదస్సులు, 50 గ్రామాలలో పారా లీగల్ వలంటీర్ల ద్వారా లోక్ అదాలత్ గురించి ప్రచారం నిర్వహించినట్లు వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ కె.రఘురాం, బార్ అసోసియేషన్ కార్యదర్శి రమేశ్‌బాబు, డీఎస్పీ జీవి పైడేశ్వరారావు, భీమవరం టుటౌన్ సీఐ జి.శ్రీనివాస్, కళాశాల కో ఆర్డినేటర్ ఎం కృష్ణంరాజు, కళాశాల ఉపాధ్యక్షుడు గోకరాజు పాండురంగరాజు తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా ఆర్‌ఆర్‌డీఎస్ కళాశాల స్వర్ణోత్సవాలు



భీమవరంలో మూర్తిరాజు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

సాక్షి, భీమవరం: భీమవరం పట్టణంలోని ఆర్ ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్వర్ణోత్సవ వేడుక, రాజారామ్‌మోహన్‌రాయ్ ద్విశత జయంతోత్సవాలు గురువారం సందడిగా సాగాయి. వక్తల ప్రసంగాలు, విద్యార్థుల సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కళాశాల ప్రిన్సిపాల్ వీకెజె ప్రసూన మాట్లాడుతూ ఆర్‌ఆర్‌డీఎస్ కళాశాలను ఏర్పాటుచేసిన విద్యాదాత చింతలపాటి వరప్రసాదమూర్తిరాజు ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలన్నారు. మూర్తిరాజు డెల్టా ప్రాంతంలో 68 విద్యా సంస్థలను నెలకొల్పి విద్యా ప్రగతికి బాటలు వేశారని కొనియాడారు. ఈ సందర్భంగా రాజారామ్ మోహన్ ద్విశత జయంత్యోత్సవాల సావనీరును ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఇందుకూరి ప్రసాదరాజు, రామప్రసాద్, సూర్యనారాయణ, డాక్టర్ సుందరరావు, సత్యనారాయణ రాజు, వంశీకృష్ణ రాజు, హనుమాన్ గుప్తా, డీవీఎస్ చంద్రాజీ, డేవిడ్ లివింగ్ స్టన్ పాల్గొన్నారు.

మళ్లీ జగనే కావాలి

మాకు మళ్లీ జగనే సీఎంగా కావాలి. సంక్షేమ, అభివృద్ధి పాలనతో రాష్ట్రాన్ని స్వర్ణయుగంగా మార్చిన వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాలని ఉమ్మడి పశ్చిమ జిల్లాలోని ప్రజలు ముక్తకంఠంతో నినదించారు. 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం ప్రారంభం రోజున వాడవాడలా పార్టీ జెండాలు ఎగురవేసి వైఎస్ జగన్ ప్రభుత్వం చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలతో కూడిన బోర్డులను ప్రదర్శించారు. మరోసారి రాష్ట్రానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అవసరాన్ని ప్రజాప్రతినిధులు ప్రజలకు వివరించారు.

- సంక్షేమ సారథికే పట్టం కడదాం
- ఉమ్మడి పశ్చిమ జిల్లాలో 'వై ఏపీ నీడ్స్ జగన్' లాంఛనంగా ప్రారంభం
- తాడేపల్లిగూడెం, తణుకులో ప్రారంభించిన మంత్రులు కొట్టు, కారుమూరి
- జెండా ఆవిష్కరణలు, అభివృద్ధి, సంక్షేమ బోర్డుల ఆవిష్కరణ



తాడేపల్లిగూడెం అర్బన్: గూడెంలో సంక్షేమ పథకాల వివరాల శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ



తణుకు అర్బన్ : తణుకులో బుక్‌లెట్‌లు ఆవిష్కరించిన మంత్రి కారుమూరి, చిత్రంలో ఎమ్మెల్సీ రవీంద్రనాథ్ తదితరులు

సాక్షి ప్రతినిధి, ఏలూరు: నాలుగున్నరేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం చేసిన సంక్షేమాన్ని ప్రతి ఒక్కరూ చూడండి.. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తూ అభివృద్ధి పనులు చేపట్టారు. ప్రతి నియోజకవర్గంలో రూ.వేల కోట్ల సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు మహాయజ్ఞంలా సాగాయి. సంక్షేమ సారథి జగన్ మోహన్‌రెడ్డికే పట్టంకట్టాలని ప్రజాప్రతినిధులు పిలుపునిచ్చారు. గురువారం ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం ప్రారంభమైంది. తాడేపల్లిగూడెంలో ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ, తణుకులో పౌరసరఫరాల శాఖామంత్రి కారుమూరి నాగేశ్వరరావు, నర్సాపురంలో ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు, మిగిలిన నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలు ప్రారంభించారు.

నాలుగున్నరేళ్ల వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలను నూరు శాతం అమలు చేసి వృద్ధిరేటులో దేశంలోనే రాష్ట్రం నెంబర్ వన్ స్థానంలో నిలిచింది. జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో నాడు–నేడు, రైతుభరోసా కేంద్రాలు, సచివాలయాలు, హెల్త్ క్లినిక్స్‌తో పాటు అనేక అభివృద్ధి పనులు పెద్ద ఎత్తున సాగాయి. ఈ క్రమంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం ద్వారా ఆయా నియోజకవర్గాల్లో ఏం చేసింది.. ప్రజలకు తెలియచేయడంతో పాటు సచివాలయాల వద్ద అభివృద్ధి బోర్డుల ఆవిష్కరణ, పార్టీ జెండాల ఆవిష్కరణ, సచివాలయాల్లోని ముఖ్యులతో సమావేశాలు నిర్వహిస్తున్నారు.

ఏలూరు జిల్లాలో..

నూజివీడు పట్టణంలో ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప అప్పారావు సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించి సమావేశంలో ప్రసంగించారు. నూజివీడులోని అన్ని మండలాల్లో ఎంపీపీలు, జెడ్పీటీసీలు, మండల పార్టీ నాయకులు కార్యక్రమాలు నిర్వహించారు. కై కలూరు మండలం ఆటపాక, వడాలి సచివాలయాల పరిధిలో ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు నేతృత్వంలో కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ పాల్గొన్నారు. దెందులూరు నియోజకవర్గం దెందులూరు మండలం జోగన్నపాలెం, పెదవేగి మండలం కొప్పాక, ఏలూరు రూరల్ మండలం పైడిచింతపాడులో ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి కార్యక్రమాన్ని నిర్వహించి సమావేశంలో ప్రసంగించారు. పోలవరం నియోజకవర్గం బుట్టాయగూడెం మండలం నిమ్మలగూడెం, కుక్కునూరు మండలం మారేడుబాకలో ఎమ్మెల్యే తెల్లం బాలరాజు పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఉంగుటూరు నియోజకవర్గం బాదంపూడిలో మండల నాయకులు, గణపవరం మండలం అర్థవరంలో ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు పాల్గొన్నారు. ఏలూరు నియోజకవర్గం ఏలూరులో మోతేవారితోట సచివాలయం–3 పరిధిలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ఎంఆర్ పెదబాబు పాల్గొన్నారు.

పశ్చిమగోదావరి జిల్లాలో..

తాడేపల్లిగూడెంలోని యాగర్లపల్లిలో జరిగిన కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ పాల్గొని ప్రభుత్వ సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. తణుకు మున్సిపల్ కార్యాలయం, మండలంలోని తేతలి గ్రామాల్లో పౌర సరఫరాల శాఖా మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు పాల్గొని మళ్లీ జగనే ముఖ్యమంత్రిగా రావాలన్నారు. నర్సాపురం నియోజకవర్గంలో మొగల్తూరు మండలం కాళీపట్నం ఈస్ట్‌లో ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉండి నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహారాజు కార్యక్రమం నిర్వహించి పార్టీ జెండాను ఆవిష్కరించి సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. పాలకొల్లు మండలం పూలపల్లిలో నియోజకవర్గ సమన్వయకర్త గూడాల గోపీ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భీమవరం నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆచంట నియోజకవర్గంలోని నాలుగు మండలాల పార్టీ నాయకులు కార్యక్రమంలో పాల్గొని సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు.

మాకు జగన్ కావాలి

తాడేపల్లిగూడెం అర్బన్: 'వై ఏపీ నీడ్స్ జగన్' అని ప్రజలను అడుగుతుంటే జగనే కావాలని ఎలుగెత్తి చెబుతున్నారని ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. స్థానిక కడకట్ల రెండో ఫ్లైఓవర్ సమీపంలో జగనన్న సంక్షేమ పథకాల పేర్లతో ఏర్పాటుచేసిన శిలాఫలకాన్ని ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ గురువారం ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ గత నాలుగేళ్ళుగా ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలతో రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో జీవిస్తున్నారన్నారు. ఎంతో మంది ముఖ్యమంత్రులు వచ్చి వెళ్ళినా జగన్ మాదిరిగా ఎవరూ సంక్షేమాన్ని అందించలేకపోయారని ప్రజలు చెప్పడం అభినందనీయమన్నారు. సంక్షేమం కొనసాగాలన్నా.. పేదల కుటుంబాల్లో సంతోషం చిరకాలం ఉండాలన్న మళ్ళీ వైఎస్సార్‌సీపీనే గెలవాలని ప్రజలు కాంక్షిస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సిపికే ఓట్లు వేసేందుకు మహిళలు, అన్నివర్గాల ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.

సంక్షేమం అందాలంటే జగనే రావాలి

తణుకు అర్బన్: ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే... పేదింటి బిడ్డలు ఉన్నతస్థాయి చదువులు చదివి అత్యున్నత స్థాయికి వెళ్లాలన్నా, పేదింట ఖరీదైన వైద్యసేవలు ఉచితంగా అందాలన్నా, వలంటీరు వ్యవస్థ ద్వారా ఇంటి గుమ్మంలోకే పింఛన్లు అందాలన్నా, అక్కచెల్లెమ్మలకు వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ ఆసరా అందాలన్నా, కులమతాలకు అతీతంగా సంక్షేమం అందాలన్నా ముఖ్యమంత్రిగా మళ్లీ జగనే రావాలని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. తణుకు మున్సిపల్ కార్యాలయ ఆవరణలో గురువారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో మంత్రి కారుమూరి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తణుకు అర్బన్: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా విప్లవాత్మక పాలన అందిస్తున్నారని స్పష్టం చేశారు. ఏ గడపలోకి వెళ్లినా మళ్లీ జగనే సీఎంగా రావాలని ఆకాంక్షిస్తున్నారని అన్నారు.



పెనుగొండ: పెనుగొండలో వైఎస్సార్‌సీపీ పతాకావిష్కరణ చేస్తున్న పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు



నరసాపురం రూరల్: రుస్తుంబాద గ్రామంలో పార్టీ జెండా ఆవిష్కరణలో పాల్గొన్న చీఫ్ విప్ ముదునూరి



ఉండి: ఉండి సచివాలయంలో సంక్షేమ వివరాల బోర్డును ప్రారంభిస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్




పాలకొల్లు అర్బన్: పూలపల్లిలో ఫ్లెక్సీ ఆవిష్కరిస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల గోపి



భీమవరం(ప్రకాశం చౌక్): 6వ వార్డులో ర్యాలీ నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

విద్యార్థులను తీర్చిదిద్దేందుకు కృషి చేయాలి

- విద్యా శాఖపై జెడ్పీ చైర్‌పర్సన్ సమీక్ష



ఉమ్మడి జిల్లా పరిధిలోని విద్యాశాఖాధికారులతో సమీక్షిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ

ఏలూరు(మెట్రో): రాష్ట్ర ప్రభుత్వం విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టి అనేక కార్యక్రమాలు రూపొందించిందని, వాటిని వినియోగిస్తూ విద్యార్థులు ఉన్నత స్థాయిలో నిలిచేందుకు అధికారులు కృషిచేయాలని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ అన్నారు. గురువారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని విద్యా శాఖ అధికారులతో ఆమె సమీక్ష నిర్వహించారు. నాడు–నేడు పనుల పురోగతి, 2023–24లో పదోతరగతి విద్యార్థుల ఉత్తీర్ణత పెంపుదలకు చర్యలు, విద్యార్థుల డ్రాపవుట్లు, మధ్యాహ్న భోజనం, పాఠశాలలో పారిశుధ్యం, బాలికలకు శానిటరీ నాప్కిన్స్ పంపిణీ వంటి అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యా శాఖాధికారులకు జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో జెడ్పీ ముఖ్య కార్యనిర్వహణాధికారి కేఎస్ఎస్ సుబ్బారావు, జిల్లా పరిషత్ ఉప ముఖ్య కార్యనిర్వహణాధికారి ఎస్.నిర్మల జ్యోతి, ఏలూరు జిల్లా విద్యా శాఖాధికారి పి.శ్యాం సుందర్, పశ్చిమ గోదావరి జిల్లా విద్యా శాఖాధికారి ఆర్ వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

మాతా శిశు మరణాలు నివారించాలి

కలెక్టర్ ప్రశాంతి



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంతి

భీమవరం ప్రకాశంచౌక్: మాతా, శిశు మరణాల నివారణకు క్షేత్రస్థాయిలో సరైన వైద్య సాయం అందించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో కలెక్టర్ అధ్యక్షతన మాతా శిశు మరణాలపై జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. కలెక్టర్లు మాట్లాడుతూ గర్భం దాల్చిన నాటి నుంచి, ప్రసవం కోసం ఆసుపత్రిలో చేర్పించడం, ప్రసవం అనంతరం తల్లీ బిడ్డలకు వైద్య సాయం అందించే క్రమంలో ఏ విధమైన అలసత్వం వహించరాదన్నారు. ఈ సంవత్సరం జూలై నుంచి సెప్టెంబర్ వరకు రెండో త్రైమాసికంలో నమోదైన మాతృ మరణాలకు హైపర్ టెన్షన్ కారణంగా ఉందన్నారు. ఎప్పటికప్పుడు బీపీ వంటి బేసిక్ టెస్టులను నిర్వహించి వారికి మందులను అందజేయాలన్నారు. తణుకు బ్యాంక్ కాలనీకి చెందిన ఆదిమూలం లక్ష్మీ సాయిదుర్గ, నరసాపురం రూరల్ మండలం కొప్పర్రుకు చెందిన దుర్గా భవాని, అత్తిలికి చెందిన కిక్కర సునీత, పెంటపాడు మండలం ముదునూరుకు చెందిన శాంతి ప్రియ, తాడేపల్లిగూడెం నరసింహారావుపేటకు చెందిన చింతాడ భారతి, మొగల్తూరు మండలం కేపీ పాలెం సౌత్‌కు చెందిన అందే రాజేశ్వరి ప్రసూతి మరణాలపై విచారణ జరిపి, సంబంధిత అధికారులకు ఆదేశాలను జారీ చేశామన్నారు. సునీత మరణంపై అత్తిలి సీహెచ్‌సీ ఏఎన్ఎంకు షోకాజ్ నోటీసు జారీ చేయాలని ఆదేశించారు. సమావేశంలో డీఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ డి.మహేశ్వరరావు, డీఐఓ, నోడల్ అధికారి డాక్టర్ దేవ సుధాలక్ష్మి, సభ్యులు పాల్గొన్నారు.

అధికారులు సమన్వయంతో పని చేయాలి



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి

భీమవరం (ప్రకాశం చౌక్): ప్రభుత్వం నిర్దేశించిన అంశాలలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేసి మంచి ఫలితాలు రాబట్టాలని జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక జిల్లా కలెక్టరు కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి మూడో దశ రీ సర్వే స్టోన్ ప్లాంటేషన్, బీహెచ్‌పీఎస్ డిస్ట్రిబ్యూషన్, ఎలక్షన్లు, అసైన్డ్ భూములు, సివిల్ సప్లయి, అడంగల్ కరెక్షన్, జగనన్న కాలనీలు, గృహ నిర్మాణాలు, స్థల సేకరణ, టూరిజం ప్రాజెక్ట్, స్పందన గ్రీవెన్స్ తదితర 20 అంశాలపై మండలాల వారీగా సంబంధిత డివిజన్, మండల స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. మూడో దశ రీ సర్వేలో 20 మండలాల్లో 104 గ్రామాలు త్వరితగతిన రీ సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. రైతులకు నోటీసులను సకాలంలో అందజేయకపోతే సదరు ఉద్యోగిపై క్రమశిక్షణ చర్యలు తప్పవని జాయింటు కలెక్టరు హెచ్చరించారు. మూడో దశ రీ సర్వే నవంబరు 30 నాటికి పూర్తి చేయాలన్నారు. నాలుగో దశ రీ సర్వే జనవరి 1న మొదలు పెట్టడానికి అధికారులు, సిబ్బంది సంసిద్ధులు కావాలన్నారు. రైతులు పంట కోసిన తర్వాత నిర్ణీత కాల వ్యవధిలో మాత్రమే గన్ని బ్యాగులను అందజేయాలన్నారు. సమస్యల పరిష్కారానికి, ఆకస్మికంగా ఎదురయ్యే సమస్యలపై వెంటనే చర్యలు తీసుకోవడానికి సంబంధిత ఆర్డీఓలు చొరవ చూపాలన్నారు. ఓటర్ల జాబితా సవరణలో భాగంగా మార్పులు, చేర్పులు, తొలగింపులు ఎన్నికల కమిషన్ నిబంధన మేరకు చేపట్టాలన్నారు. త్వరితగతిన కోర్టు కేసులు పరిష్కారం అయ్యేలా చూడాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా రెవిన్యూ అధికారి కె.కృష్ణవేణి, ఆర్డీవో కె.శ్రీనివాసులు రాజు, గ్రామ, వార్డు సచివాయాల జిల్లా అధికారి, ఇన్‌చార్జి జిల్లా సహకార శాఖ అధికారి కేసీహెచ్ అప్పారావు, జిల్లా సర్వే అధికారి కె.జాషువా తదితరులు పాల్గొన్నారు.

ధర్మప్రచార మాసోత్సవాలకు సర్వం సిద్ధం



ఉత్సవాలకు ముస్తాబైన శ్రీవారి ధర్మప్రచార రథం

ద్వారకాతిరుమల: శ్రీవారి క్షేత్రంలో ధర్మప్రచార మాసోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభం కానున్నాయి. ఉత్సవాల నిర్వహణకు ఆలయ అధికారులు సర్వం సిద్ధం చేశారు. అందులో భాగంగా ఆలయ అనివేటి మండపంలో ధార్మిక సభ నిర్వహణకు వేదికను ఏర్పాటు చేశారు. అలాగే స్వామివారి ధర్మప్రచార రథాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. ఈ నెల 9న ఉదయం 9.30 గంటలకు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ దంపతులు స్వామి, అమ్మవార్లకు పట్టు వస్త్రాలను సమర్పిస్తారు. అనంతరం ఆలయ జంటగోపురాల ప్రాంతంలో ఈ ఉత్సవాలను మంత్రి ప్రారంభిస్తారని ఆలయ ఈఓ వేండ్ర త్రినాథరావు తెలిపారు. అలాగే అనివేటి మండపంలో ధార్మిక సభను నిర్వహిస్తామన్నారు. ఆ తరువాత కొండపై నూతనంగా నిర్మించిన 1 మెగావాట్ సోలార్ ప్లాంట్‌ను, ఆలయ తూర్పు రాజగోపుర ప్రాంతంలో నిర్మించనున్న అనివేటి మండపం ఫేజ్–2 శిలాఫలకాన్ని, శివాలయం వద్ద చేపట్టనున్న 5 అంతస్తుల రాజగోపురం నిర్మాణానికి, టిన్‌సెల్ఫ్ రూఫ్ షెడ్ నిర్మాణానికి శంకుస్థాపనలు జరుపనున్నట్టు ఈఓ తెలిపారు.

క్లుప్తంగా

స్కూలు బస్సు ఢీకొని విద్యార్థి మృతి



దేవదత్తు మృతదేహం వద్ద విలపిస్తున్న బంధువులు

తాడేపల్లిగూడెం అర్బన్: స్కూలు నుంచి ఇంటికి సైకిల్‌పై వెళుతుండగా, అదే పాఠశాలకు చెందిన బస్సు ఢీకొని ఓ విద్యార్థి అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. వివరాలిలా ఉన్నాయి. కుంచనపల్లి గ్రామానికి చెందిన తూముల దేవదత్తు (12) పట్టణంలోని శశి ఇంగ్లిష్ మీడియం స్కూలులో ఆరో తరగతి చదువుతున్నాడు. రోజు మాదిరిగానే స్కూలు విడిచిపెట్టగానే ఇంటికి సైకిల్‌పై వస్తుండగా, వెనుక నుంచి వచ్చిన అదే స్కూలు బస్సు ఢీకొంది. దీంతో తలకు బలమైన గాయాలు కావడంతో ఘటనా స్థలంలోనే మృతి చెందాడు. మృతదేహాన్ని ఏరియా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. తండ్రి సూర్యనారాయణ తాడేపల్లిగూడెంలో బ్యాంకు ఆఫ్ ఇండియా మేనేజర్‌గా పనిచేస్తుండగా, తల్లి పూర్ణిమ విజయవాడ సేల్స్ ట్యాక్స్ విభాగంలో ఉద్యోగిగా విధులు నిర్వర్తిస్తున్నారు. దేవదత్తుకు నాలుగేళ్ల సోదరుడు ఉన్నాడు. పట్టణ ఎస్సై జీజే ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఖోఖో ఎంపిక పోటీల వేదిక మార్పు

దెందులూరు: ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఖోఖో సబ్ జూనియర్ జట్ల ఎంపిక పోటీలు ఈ నెల 11న లక్కవరంలో నిర్వహించనున్నట్లు ఖోఖో సంఘ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఈ.సాంబశివరావు, ఎస్‌వీ రంగారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ముందుగా ప్రకటించిన మేరకు ఉంగ్రాజవరం మండలం వేలివెన్ను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఈ పోటీలు నిర్వహించాల్సి ఉందని, అయితే అనివార్య కారణాల వల్ల ఈ నెల 11న జంగారెడ్డిగూడెం మండలం లక్కవరం ఉన్నత పాఠశాలలో ఉదయం 10 గంటలకు ఎంపిక పోటీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

సర్కారు ఆస్పత్రుల్లో ఖరీదైన వైద్యం

- సీఎం వైఎస్ జగన్ చొరవతో పేదలకు మెరుగైన వైద్యం
- రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి
- తణుకు జిల్లా కేంద్ర ఆసుపత్రిలో పలు విభాగాల ప్రారంభం



తణుకు జిల్లా కేంద్ర ఆస్పత్రిలో ఏసీ వార్డును ప్రారంభిస్తున్న మంత్రి కారుమూరి, చిత్రంలో ఎమ్మెల్సీ రవీంద్రనాథ్

తణుకు అర్బన్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు ఖరీదైన వైద్య సదుపాయాలను ప్రభుత్వ ఆస్పత్రుల్లోకి అందుబాటులోకి తీసుకువచ్చారని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. తణుకు జిల్లా కేంద్ర ఆస్పత్రిలో గురువారం ఆయన కారుమూరి పలు విభాగాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో పేదింట అనారోగ్య సమస్యలకు చావే శరణ్యంగా ఉండేదని, కానీ నేడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చొరవతో ప్రభుత్వ ఆస్పత్రుల్లో అత్యాధునిక పరికరాలతో అత్యున్నత వైద్యసేవలు అందుబాటులోకి రావడంతో పేదవర్గాలు ఖరీదైన వైద్యాన్ని ఉచితంగా పొందుతున్నారన్నారు. తణుకు ప్రభుత్వాసుపత్రిలో సుమారుగా రూ.1 కోటి విలువైన విభాగాలను ప్రారంభించడం సంతోషంగా ఉందని, ఆస్పత్రి మరమ్మతుల కోసం మరో రూ.21 లక్షలను ప్రభుత్వం మంజూరు చేసిందని, త్వరలోనే పనులు ప్రారంభిస్తారని చెప్పారు. ముఖ్యంగా హార్ట్ స్ట్రోక్ వచ్చిన బాధితులకు గోల్డెన్ హవర్‌లో చేయాల్సిన స్ట్రెప్టోకినాస్ ఇంజెక్షన్ విభాగాన్ని తణుకు ఆస్పత్రిలో ప్రారంభించడం శుభసూచకమని అన్నారు. ఇప్పటివరకు స్ట్రోక్ వచ్చిన వెంటనే ఇతర ప్రాంతాలకు తీసుకువెళ్లే పరిస్థితి ఉండేదని, కానీ తాజాగా ప్రభుత్వాసుపత్రిలో ప్రారంభించిన ఈ విభాగంలో అత్యాధునిక పరికరాలు అందుబాటులో ఉన్నాయన్నారు. బాధితుడికి పరీక్షలు నిర్వహిస్తూ సుమారుగా రూ.30 వేల విలువైన ఇంజక్షన్‌ను వైద్యులు ఇస్తారని, ఆ తరువాత వైద్యం కోసం ఎక్కడికైనా వెళ్లవచ్చని అన్నారు. తొలుత ఎస్ఎన్‌సీయూ, హెచ్‌డీయూ వార్డు, త్వరలో అందుబాటులోకి రానున్న కీమోథెరపీ విభాగం, ఏసీ వార్డులను మంత్రి ప్రారంభించారు.

కాన్‌రాజ్‌ను అభినందించిన మంత్రి

తణుకు జిల్లా కేంద్ర ఆస్పత్రిలో ప్రసవాల అనంతరం బాలింతలు, శిశువులను ఉంచేందుకు 18 పడకల ఏసీ వార్డును దాత, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు జయంతి జ్యూయలరీస్ అధినేత కాన్‌రాజ్ సహకారంతో ఏర్పాటు చేయడం అభినందనీయమని మంత్రి కారుమూరి అన్నారు. ఈ సందర్భంగా కాన్‌రాజ్‌ను మంత్రి కారుమూరి ప్రత్యేకంగా అభినందించారు. ఆస్పత్రి ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ వెలగల అరుణ, ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్, ఏఎంసీ మాజీ చైర్మన్ చిట్టూరి శ్రీవెంకట సుబ్బారావు, అభివృద్ధి కమిటీ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ దాట్ల సుందరరామరాజు, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు మంగెన సూర్య, తణుకు మండల అధ్యక్షులు బోడపాటి వీర్రాజు, కమిటీ సభ్యులు, రేలంగి రాంబాబు, కుడుపూడి చంద్రరావు, శ్రీలత, ఆస్పత్రి వైద్యులు పాల్గొన్నారు.

లారీ ఢీకొని ఇద్దరి దుర్మరణం



తాడువాయి వద్ద ప్రమాదం దృశ్యం, వ్యాన్‌లో మృతదేహాలు

జంగారెడ్డిగూడెం రూరల్: జాతీయ రహదారి తాడువాయి వద్ద గురువారం రాత్రి వ్యాన్‌ను లారీ ఢీకొన్న ఘటనలో వ్యాన్‌లో ఉన్న ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు అక్కడికక్కడే దుర్మరణం చెందగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వివరాలిలా ఉన్నాయి. హైదరాబాద్‌కు చెందిన ఓ ఫైనాన్స్ సంస్థ రాజమండ్రిలో ఓ వ్యక్తి నుంచి కారును స్వాధీనం చేసుకుని రికవరీ వ్యాన్ ద్వారా హైదరాబాద్‌కు తీసుకువెళుతున్నారు. వ్యాన్ తాడువాయిలోని హైస్కూల్ వద్దకు వచ్చేసరికి ఎదురుగా వస్తున్న లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో వ్యాన్‌లో ఉన్న నలుగురు వ్యక్తుల్లో ఇద్దరు ఘటనా స్థలంలోనే మృతి చెందగా, మరో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. వీరి వివరాలను ఇంకా లభించలేదు. హైదరాబాద్‌కు చెందినవారిగా పోలీసులు భావిస్తున్నారు. ప్రమాదంపై సమాచారం అందుకున్న జంగారెడ్డిగూడెం ఎస్సై మల్లికార్జునరెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను జంగారెడ్డిగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై వివరాలను సేకరిస్తున్నారు.

15 నుంచి జాతీయ టెన్నిస్ టోర్నమెంట్



టోర్నమెంట్ పోస్టర్ విడుదల చేస్తున్న టెన్నిస్ అసోసియేషన్ ప్రతినిధులు

నరసాపురం: నరసాపురంలో ఈ నెల 15 నుంచి 21వ తేదీ వరకు ఆల్ ఇండియా సీనియర్ రేటింగ్ టెన్నిస్ టోర్నమెంట్ నిర్వహించనున్నారు. నరసాపురం టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఆఫీసర్స్ క్లబ్ వేదికగా ఈ పోటీలు జరగనున్నాయి. పట్టణంలో గత 30 ఏళ్లుగా జాతీయ స్థాయిలో టెన్నిస్ టోర్నమెంట్స్ జరిగేవి. మధ్యలో కొంతకాలం ఇవి నిలిచిపోగా రెడ్డప్ప ధవేజీ ఆధ్వర్యంలో కరోనాకు ముందు పునఃప్రారంభించారు. టోర్నీకి సంబంధించిన వివరాలను గురువారం పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రెడ్డప్ప ధవేజీ, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కానూరి బుజ్జి వెల్లడించారు. ఈ ఏడాది 45 ఏళ్ల పైబడిన వారిని ఆహ్వానిస్తూ సీనియర్ రేటింగ్ టెన్నిస్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్టు ధవేజీ చెప్పారు. విజేతలకు రూ.5 లక్షల ప్రైజ్‌మనీ అందిస్తున్నామన్నారు. కానూరి బుజ్జి మాట్లాడుతూ ఏపీ, తెలంగాణ, తమిళనాడు, మహారాష్ట్ర, యూపీ తదితర రాష్ట్రాలకు చెందిన సుమారు 200 మంది క్రీడాకారులు పాల్గొంటారని చెప్పారు. ఎన్ఆర్ఐ కొవ్వలి యతిరాజరామ్మోహన్ నాయుడు ఆర్థిక సహకారంతో ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని చెప్పారు. ఆల్ ఇండియా స్టేట్ టెన్నిస్ అసోసియేషన్ (ఐస్టా) ఆధ్వర్యంలో నరసాపురం టెన్నిస్ అసోసియేషన్ పర్యవేక్షణలో పోటీలు సాగుతాయన్నారు. ఈ సమావేశంలో అసోసియేషన్ ప్రతినిధులు తెలగంశెట్టి నారాయణరావు, పి.నందకుమార్, అప్పాజీ పాల్గొన్నారు.

జగనన్న కాలనీల్లో విద్యుదీకరణ వేగిరపర్చాలి



ఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్‌ను కలిసిన ఓసీ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): జగనన్న కాలనీల్లో విద్యుదీకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఏపీఈపీడీసీఎల్ సీఎండీ ఇమ్మడి పృథ్వీతేజ ఆదేశించారు. గురువారం స్థానిక విద్యుత్ భవన్‌లోని ఎస్ఈ కార్యాలయంలో విద్యుత్ అధికారులు, ఉద్యోగులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ అభివృద్ధి పనులు, విద్యుత్ ఉపకేంద్రాల నిర్మాణాలు, ఆర్‌డీఎస్ పథకం పనులను సైతం త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. విద్యుత్ వినియోగదారులు ఎదుర్కొనే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, కొత్త సర్వీసు మంజూరులో ఆలస్యం చేస్తే సహించబోనన్నారు. అలాగే విద్యుత్ పంపిణీ జరిగే నష్టాలను నిలువరించాలని, బకాయిలను వసూలు చేసి రెవెన్యూలో సర్కిల్‌ను ముందుంచాలని, విద్యుత్ ప్రమాదాలు జరగకుండా నెట్‌వర్క్ రెక్టిఫికేషన్ పనులను యుద్ధ ప్రతిపదికన పూర్తి చేయాలన్నారు. విద్యుత్ పరివర్తకాలు చెడిపోకుండా తగిన జాగ్రతలు తీసుకోవాలని సూచించారు. సంస్థ డైరెక్టర్లు ఏవీవీ సూర్యప్రతాప్, బీ రమేష్ ప్రసాద్, డీ చంద్రం, సీజీఎం డీ సుమన్ కల్యాణి, ఎస్ఈ పీ సాల్మన్‌రాజు, ఈఈలు, ఏఈఈలు పాల్గొన్నారు. అనంతరం విద్యుత్ సంస్థలో పదోన్నతులను చేపట్టిన సందర్భంగా విద్యుత్ ఓసీ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు సీఎండీ పృథ్వీతేజ్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తురగా రామకృష్ణ, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోపాలకృష్ణ, నిరంజన్, కోశాధికారి జీసీవీ రామయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ బీ వీరభద్రరావు ఉన్నారు.

నిట్‌ను సందర్శించిన తైవాన్ ఆచార్యులు

తాడేపల్లిగూడెం: తైవాన్‌లోని నేషనల్ సన్ యట్–సెన్ యూనివర్సిటీకి చెందిన ఆచార్యులు డాక్టర్ హెచ్‌డీ యాంగ్, డాక్టర్ కాకర్ల దేవి చంద్రశేఖర్ గురువారం ఏపీ నిట్ కళాశాలను సందర్శించారు. ఇండియా, తైవాన్ సహకార ప్రాజెక్టులో భాగంగా నిట్ ప్రాంగణంలోని ప్రయోగశాలలు, భవనాలను తైవాన్ ఆచార్యులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆచార్యులు యాంగ్ మాట్లాడుతూ సూపర్ కండక్టివిటీ అభివృద్ధి, విద్యుత్‌శక్తి సరఫరా, ఎలక్ట్రికల్ వాహనాల ఉపయోగం, వాటి ప్రాధాన్యతను వివరించారు. ఆచార్యులు కాకర్ల చంద్రశేఖర్ మాట్లాడుతూ ఇండో–తైవాన్ ప్రాజెక్టులో భాగంగా ఏపీ నిట్, ఎన్ఎస్‌వైఎస్ యూనివర్సిటీల మధ్య సత్సంబంధాలు, భవిష్యత్ ప్రయోజనాలను వివరించారు. ఉద్యోగావకాశాలు, దరఖాస్తు చేసుకునే విధానాలపై విద్యార్థులకు తెలియజేశారు. నిట్ ఆచార్యుడు డాక్టర్ జి.కృష్ణమూర్తి తాను చేస్తున్న ప్రాజెక్టు లక్ష్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో డీన్‌లు శాస్త్రి, జయరామ్, ఆచార్యులు సందీప్, అరుణ్‌కుమార్, తపస్, రాముడు, సుదర్శన్, అమరేంద్ర, శరత్, సురేంద్ర పాల్గొన్నారు.

సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహిద్దాం

ఉండి: గోదావరి జిల్లాల్లో సేంద్రియ, ప్రకృతి వ్యవసాయం చేపట్టేలా రైతులను, ఔత్సాహికులను ప్రోత్సహిద్దామని గోదావరి మండలాల సహపరిశోధనా సంచాలకురాలు భరతలక్ష్మి అన్నారు. గురువారం ఎన్నార్పీ అగ్రహారం కృషీ విజ్ఞాన కేంద్రం వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని కేవీకే ప్రోగ్రాం కో–ఆర్డినేటర్ డాక్టర్ ఎస్.మల్లికార్జునరావు ఆధ్వర్యంలో సేంద్రియ, ప్రకృతి వ్యవసాయదారులు, వినియోగదారులు, వ్యాపారవేత్తల సదస్సు నిర్వహించారు. భరతలక్ష్మి, జేడీఏ జడ్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయం ద్వారా ఎన్నో ఉపయోగాలు ఉన్నాయన్నారు. ప్రస్తుతం వరిలో ఉధృతంగా ఉన్న తెల్లదోమ.. రసాయన పురుగు మందులు వాడటం వల్లనే వస్తోందన్నారు. నాణ్యమైన, ఆరోగ్యకర ఉత్పత్తులను కేవలం సేంద్రియ వ్యవసాయం ద్వారానే పొందగలమన్నారు. ఆయుర్వేద ఉత్పత్తుల నుంచి విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీకి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రతి ఒక్కరూ సేంద్రియ, ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను వినియోగించేలా ప్రోత్సహించాలన్నారు. సేంద్రియ ఉత్పత్తిదారులు సేంద్రియ ధ్రువీకరణ పత్రాలు చేయించుకుంటే అధిక ధరలను పొందవచ్చన్నారు. వరి పండించే రైతులు రబీ లేదా వేసవిలో అదే భూమిలో అపరాలను తప్పనిసరిగా పండించి భూసారాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. అనంతరం రైతులు, వినియోగదారులు, వ్యాపారులతో చర్చా కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ ఎ.శ్రీరామ్, శాస్త్రవేత్తలు ఎన్.దెబోరామెస్సియానా, ఎ.శ్రీనివాసరావు, ఎ.రాజేష్, పీ వినయలక్ష్మి, బీ రజిత, ఏడీఏ కేఎస్ఎస్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

మద్యం స్వాధీనం.. ఇద్దరి అరెస్టు

భీమడోలు: ఆగడాలలంక, చెట్టున్నపాడు గ్రామాల్లో కిళ్లీ దుకాణాలపై గురువారం రాత్రి పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి అక్రమంగా మద్యం కలిగి ఉన్న ఇద్దరిని అదుపులోకి తీసుకుని వారి నుంచి 16 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఆగడాలలంకలో ముంగర ధనలక్ష్మి నుంచి 9 బాటిళ్లు, చెట్టున్నపాడులో బోయిన ఏడుకొండలు నుంచి ఏడు క్వార్టర్ బాటిళ్లను పట్టుకున్నారు. భీమడోలు ఎస్సై చావా సురేష్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

క్లుప్తంగా

కోర్టు గుమాస్తాలకు కంటి పరీక్షలు

తణుకు అర్బన్: వృత్తిపరంగా ఒత్తిడి గురయ్యే న్యాయవాదులు, గుమస్తాలు ఆరోగ్యంపై శ్రద్ధ కలిగి ఉండాలని తణుకు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సూరంపూడి కామేష్ అన్నారు. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం కంటి వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి వైద్య శిబిరాన్ని న్యాయమూర్తులు ప్రారంభించడం మంచి పరిణామమన్నారు. శిబిరానికి హాజరైన 100 మంది న్యాయవాదులు, కోర్టు గుమస్తాలు, న్యాయవాద గుమస్తాలకు నిసా హాస్పటల్ వైద్యులు డాక్టర్ హుస్సేన్, డాక్టర్ హప్తాబ్ వైద్యపరీక్షలు నిర్వహించారు. వైద్యసేవల అనంతరం వైద్యులను న్యాయవాదులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఎం.సత్యనారాయణమూర్తి, చింతపల్లి నాగేశ్వరరావు, నాగార్జునదాస్, లాజరస్, పొట్ల సురేష్, జెస్‌పాల్, కె.వెంకటేశ్వరరావు, సిద్దూ, సంజయ్ పాల్గొన్నారు.

గ్రామాల్లో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాల షెడ్యూల్

తాడేపల్లిగూడెం రూరల్: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం ఈనెల 23వ తేదీ వరకు ఆయా గ్రామాల్లో జరగనున్నదని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు వెలిశెట్టి నరేంద్ర కుమార్ గురువారం తెలిపారు. ఈనెల 10న కుంచనపల్లి, 14న ఎల్.అగ్రహారం, 15న కొండ్రుప్రోలు, 16న వెంకట్రామన్నగూడెం, 17న చిన తాడేపల్లి, 20న కడియద్ద, 21న జగ్గన్నపేట, 22న మెట్ట ఉప్పరగూడెం, 23న మోదుగగుంట గ్రామాల్లో నిర్వహించనున్నట్లు వివరించారు. పార్టీ శ్రేణులు కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

పెంటపాడు డిగ్రీ కళాశాలను పరిశీలించిన ఆర్జేడీ

పెంటపాడు: స్థానిక డీఆర్‌జీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం జిల్లాలోని అన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్స్‌తో ఆర్జేడీ డాక్టర్ చప్పిడి కృష్ణ సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ కళాశాలలోని విద్యార్థులు, అధ్యాపక నిష్పత్తి, వసతులు తదితర అంశాలపై చర్చించారు. పెంటపాడు కళాశాల న్యాక్ అక్రిటేషన్‌కు వెళ్తున్న సందర్భంగా కళాశాలలోని అన్ని విభాగాలను సందర్శించారు. పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ప్రిన్సిపల్స్, వైస్ ప్రిన్సిపల్స్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల బోర్డుల ఆవిష్కరణ

ఇరగవరం: మండలంలోని ఇరగవరం-1 సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డులను గురువారం సర్పంచ్ కంకిపాటి శ్రీనివాస్ ఆవిష్కరించినట్లు ఎంపీడీవో ఎ.శ్రీనివాస్ తెలిపారు. అనంతరం వాటిని పరిశీలించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత నాలుగున్నర సంవత్సరాల పరిపాలనలో ప్రభుత్వం గ్రామ ప్రజలకు, గ్రామంలో జరిగిన అభివృద్ధి పనుల వివరాలు వివరించారు. సచివాలయ సిబ్బంది, వలంటీర్లు గ్రామాల్లోని ఇళ్లకు వెళ్ళి చేకురిన లబ్ధి, పథకాల వివరాలు తెలియజేయాలన్నారు. డీసీఎంఎస్ డైరెక్టర్ పెన్మెత్స సుబ్బరాజు, ఎంపీపీ అవిశేలు మంగతాయారు, ఎంపీటీసీలు పాల పాలేశ్వరరావు, మంగేన రామానాయుడు, ఈవోపీఆర్డీ నరసింహమూర్తి, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

దుకాణాల్లో సోదాలు

తాడేపల్లిగూడెం: ప్లాస్టిక్ కవర్ల వాడకానికి సంబంధించి మునిసిపల్ అధికారులు గురువారం పట్టణంలోని దుకాణాలలో సోదాలు చేశారు. నిబంధనలను మీరి విక్రయిస్తున్న దుకాణదారులపై కేసులు నమోదు చేశారు. కవర్లను స్వాధీనం చేసుకుని, అపరాధ రుసుం వసూలు చేశారు. శానిటరీ ఉద్యోగులు పాల్గొన్నారు.

కార్గో సేవల్లో గూడెంను ప్రథమ స్థానంలో నిలపాలి

తాడేపల్లిగూడెం (టీఓసీ): కార్గో సేవల్లో తాడేపల్లిగూడెం డిపోను నెంబర్ వన్ స్థానంలో నిలపాలని ఏటీఎం కమర్షియల్ సుబ్బారావు (ఏలూరు) అన్నారు. పట్టణంలోని ఆర్టీసీ గ్యారేజీలో గురువారం కార్గో సేవలపై కార్మికులు ఉద్యోగులకు అవగాహన కార్యక్రమంతో పాటు లక్కీ డ్రాను తీశారు. సుబ్బారావు మాట్లాడుతూ గత ఏడాది పశ్చిమ గోదావరి జిల్లా నెంబర్ వన్ స్థానంలో నిలిచిందన్నారు. తదుపరి స్థానంలో తిరుపతి క్యాష్ ప్రైజ్ అందుకుందని చెప్పారు. సమన్వయంతో పనిచేస్తే కార్గో సేవలు మరింత మెరుగుపడతాయని వెల్లడించారు. దీపావళి సందర్భంగా కార్గో పార్సిల్ సర్వీస్ సేవల్లో దీపావళి మందుగుండు సామాగ్రి రవాణా చేయవద్దని హితవు పలికారు. డిపో మేనేజర్ వైఎస్ఎన్ మూర్తి, డీఎంఈ మాధవరావు, డ్రైవర్లు, కండెక్టర్లు, గ్యారేజీ సిబ్బంది పాల్గొన్నారు.

'ఎస్సీ వర్గీకరణ సభలకు నరేంద్ర మోదీ రావడం సరికాదు'

తాడేపల్లిగూడెం (టీఓసీ): మాల, మాదిగ (ఎస్సీ)ల ఐక్యత కోసం దేశ ప్రధాని కృషి చేయాలే తప్పా ఎస్సీల వర్గీకరణ అంటూ రాజకీయ సభల్లో మాట్లాడేందుకు నరేంద్ర మోదీ రావడం సరికాదని, అలా వస్తే రానున్న ఎన్నికల్లో బీజేపీకి తగిన గుణపాఠం చెబుతామని, ఉద్యమాలు తప్పవని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు, జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు చీకటిమిల్లి మంగరాజు అన్నారు. తాడేపల్లిగూడెంలో గురువారం నిర్వహించిన మాల మహానాడు సమావేశంలో ఆయన మాట్లాడారు.

అందుకే.. మళ్లీ జగన్ కావాలి

- అవినీతి రహిత పాలనే లక్ష్యం
- అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం
- సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజా నీరాజనం
- మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు



తణుకులో వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించిన మంత్రి కారుమూరి



తేతలిలో జరిగిన సభలో మాట్లాడుతున్న మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు

తణుకు టౌన్: రాష్ట్రంలో అవినీతికి తావు లేకుండా, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లోకే సంక్షేమ పథకాల సొమ్ములు జమ చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రానికి మళ్లీ అవసరమని రాష్ట్ర పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. గురువారం సాయంత్రం తణుకు రూరల్ మండలం తేతలి గ్రామ సచివాలయం వద్ద నిర్వహించిన ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలని.. అనే కార్యక్రమంపై జరిగిన సదస్సుకు మంత్రి కారుమూరి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమానికి వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు బోడపాటి వీర్రాజు అధ్యక్షత వహించగా, మంత్రి నాగేశ్వరరావు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ఇప్పటి వరకు రాష్ట్రంలో రూ.4 లక్షల 67 వేల కోట్ల విలువైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారని గుర్తు చేశారు. మహిళల గౌరవం పెంచాలని, వారి గడప వద్దకే సంక్షేమ పథకాలు అందించేందుకు వలంటీర్ వ్యవస్థను అమలు చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డే రాష్ట్రానికి అవసరమన్నారు. ఎన్ని ఇబ్బందులున్నా సంక్షేమ పథకాలన్నీ ఒక టైమ్ టేబుల్ ప్రకారం రాష్ట్ర ప్రజల సంక్షేమానికి సమర్థవంతంగా అమలు చేస్తున్న సీఎం జగనే రాష్ట్రానికి కావాలని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో ఒక్క తేతలి గ్రామంలో కేవలం రూ.7 కోట్ల 84 లక్షల వ్యయంతో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేయగా, నాలుగున్నరేళ్లలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రూ.70 కోట్ల 06 లక్షలను అంటే గతం కంటే పది రెట్లను వ్యయం చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఇళ్లులేని పేదలందిరికీ రూ.55 లక్షల కోట్ల విలువ చేసే భూములను 32 లక్షల కుటుంబాలకు అందించారని చెప్పారు. కానీ రాష్ట్రానికి మూడుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు నాయుడు పేదలకు ఒక్క సెంటు భూమిని ఇవ్వలేదన్నారు. అదే సమయంలో రాష్ట్రంలోని పేదలకు దక్కాల్సిన అనేక పథకాలను దోచుకున్నాడని చెప్పారు. ఒక్క అనంతపురం కియా కార్ల కంపెనీకి 600 ఎకరాలను ఎకరానికి రూ.10 లక్షలతో కొనుగోలు చేసి చదును చేయడానికి ఎకరానికి రూ. 30 లక్షలు ఖర్చు చేసినట్లు అవినీతి భాగోతం కొత్తగా వెలుగులోకి వచ్చిందన్నారు. అదేవిధంగా మద్యం, ఇసుక, ఫైబర్ నెట్, స్కిల్ స్కామ్‌లలో అడ్డంగా దొరికి జైలులో ఊచలు లెక్కిస్తున్నాడని చెప్పారు. ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో 2 లక్షల 68 వేల చిన్న, మధ్య, పెద్ద తరహా పరిశ్రమలు ఏర్పాటు చేశారని చెప్పారు. అదే గత ప్రభుత్వంలో కేవలం 35 వేల పరిశ్రమలు మాత్రమే ఏర్పాటు చేశారని చెప్పారు. రాష్ట్రంలో చిన్న పరిశ్రమల ద్వారా 16 లక్షల 58 వేల మంది ఉపాధి అవకాశాలు పొందారని చెప్పారు. ఈ అభివృద్ధి కొనసాగించాలంటే ఏపీకి మళ్లీ జగనే కావాలని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ సరెళ్ల క్రాంతి ప్రియ, ఎంపీపీ రుద్ర ధనరాజు, వైస్ ఎంపీపీ గారపాటి పద్మజ, గ్రామ కమిటీ అధ్యక్షుడు కోట నాగేశ్వరరావు, మండల ప్రత్యేకాధికారి పి.శ్రీనివాసరావు, ఎంపీడీవో కె.కిరణ్‌కుమార్, తహసీల్దార్ పీఎన్‌డీ ప్రసాద్, సొసైటీ అధ్యక్షుడు సతీష్ రాజు, వేల్పూరు సొసైటీ అధ్యక్షుడు పెనుమర్తి వెంకట్రామన్న, పార్టీ నాయకులు సరెళ్ల వీరతాత, భూపతిరాజు రామకృష్ణం రాజు పాల్గొన్నారు.

జగనన్నే మరలా ముఖ్యమంత్రి కావాలి

తణుకు అర్బన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న సంక్షేమం, అభివృద్ధిని ప్రతి గడపలోనూ ఆదరిస్తున్నారని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. తణుకు 5వ వార్డులో గురువారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే.. కార్యక్రమంలో భాగంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీకి జగనే ఎందుకు కావాలంటే ఆయన ఉంటేనే పేదలందరికీ నవరత్నాల రూపంలో సంక్షేమం అందుతుందని అన్నారు. పాదయాత్రలో అక్కచెల్లెమ్మల కష్టాలు నేరుగా చూసి సృష్టించిన సంక్షేమ ఫలాలు పారదర్శకంగా అందాలంటే జగనన్నను మీ అందరూ మరలా ముఖ్యమంత్రిగా చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా అవినీతికి తావులేకుండా పథకాలన్నీ లబ్ధిదారుల ఇంటి గడపలోకే వెళ్లాలనే ఉద్దేశ్యంతోనే సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. అనంతరం మంత్రి కారుమూరి 5వ వార్డులో ఇంటింటికి వెళ్లి ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలని ప్రజలకు ప్రశ్నలు వేశారు. ఈ సందర్భంగా 5వ వార్డులో పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాథ్, ఏఎంసీ మాజీ చైర్మన్ చిట్టూరి శ్రీవెంకట సుబ్బారావు, జేసీఎస్ పట్టణ కన్వీనర్ యిండుగపల్లి బలరామకృష్ణ, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు మంగెన సూర్య, తణుకు నియోజకవర్గ పరిశీలకులు యోగేంద్రబాబు, 5వ వార్డు ఇన్‌చార్జ్ సుద్దుల పాండు, పొట్ల సురేష్, సామంతుల అప్పారావు పాల్గొన్నారు.

నా ప్రాణం జగనన్న భిక్షే

క్యాన్సర్ వ్యాధి బాధపడుతున్న నాకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న ఆరోగ్య శ్రీ పథకం చాలా ఉపయోగపడుతుంది. రూ.లక్షల ఖరీదైన వైద్యాన్ని ఉచితంగా పొంది ఈ రోజున మాట్లాడుతున్నాను అంటే జగనన్న పెట్టిన ప్రాణభిక్షే. గ్రామంలో నాకు సొంతిల్లు లేదు. ప్రభుత్వం ద్వారా ఇంటి స్థలం మంజూరైంది. త్వరలోనే ఇల్లు నిర్మించుకుంటాం. మాకు మేలు కలిగినందుకే మళ్లీ జగనే రాష్ట్రానికి కావాలి.

– ఉప్పల సత్యవతి, తేతలి, తణుకు మండలం

పేదలు బతకాలంటే..

పేద ప్రజలందరూ బతకాలంటే రాష్ట్రానికి జగనే కావాలి. నా కుటుంబంలో జరిగిన అన్యాయానికి మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు ద్వారానే పరిష్కారం పొందాను. ఇప్పుడు నా కుమార్తె ఉద్యోగం చేసుకుంటుందంటే అంతా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం, కారుమూరి చేసిన సహాయం. అందుకే జగనే రాష్ట్రానికి అవసరం.

– కంచాడ అరుణ రాజేశ్వరి, తేతలి, తణుకు మండలం.

ఐదు పథకాలు పొందా..

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో ఐదు పథకాలలో లబ్ధి పొందాం. కాపు నేస్తం, రుణ మాఫీ, కుమార్తె బీటెక్ విద్యలో ఫీజు రీయింబర్స్‌మెంట్, ఇంటి స్థలం వంటి లక్షలు విలువ చేసే సంక్షేమ, అభివృద్ధి పథకాలు పొందాం. కాబట్టి జగనే ఏపీ కావాలి.

– లక్ష్మీ అమ్మాజీ, తేతలి, తణుకు మండలం.

ప్రతి గింజనూ కొంటాం



తేతలిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి కారుమూరి

తణుకు టౌన్: రైతులు పండించిన ప్రతి గింజనూ ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తుందని రాష్ట్ర పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు చెప్పారు. గురువారం తణుకు రూరల్ మండలం తేతలి గ్రామంలోని రైతు భరోసా కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్‌బీకే కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన రైతు భరోసా రెండో విడతలో లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎంపీపీ రుద్ర ధనరాజు, మండల పార్టీ అధ్యక్షుడు బోడపాటి వీర్రాజు, గ్రామ కమిటీ అధ్యక్షుడు కోట నాగేశ్వరరావు, సొసైటీ అధ్యక్షుడు పేరిచర్ల వెంకట సతీష్ రాజు, అధికారులు పాల్గొన్నారు.

సహకార సంఘాల బలోపేతానికి కృషి చేయాలి



మాట్లాడుతున్న ఎస్ఎన్ఎల్‌టీ శ్రీనివాస్

తణుకు టౌన్: సహకార సంఘాల బలోపేతానికి సొసైటీల అధ్యక్షులు, సీఈవోలు సమిష్టిగా కృషి చేయాలని కేంద్ర సహకార శాఖ రాష్ట్ర కో ఆర్డినేటర్ డాక్టర్ ఎస్ఎల్ఎన్‌టీ శ్రీనివాస్ అన్నారు. గురువారం తణుకు పైడిపర్రు సొసైటీ కార్యాలయంలో తణుకు డివిజన్‌లో సహకార సంఘాల కార్యదర్శులు, అధ్యక్షులు, సభ్యులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సహకార సంఘాలను బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని ఆయన వివరించారు. సహకార వ్యవస్థలో ఉన్న బలహీనతలు, లోపాలను సరిదిద్ది సహకార సంస్థల ఆదాయ వనరులను పెంచాలని కోరారు. సహకార సంఘాలు ఆర్థిక స్వావలంబన దిశగా నూతన కేంద్రీయ సహకార విధానాన్ని రూపొందించేందుకు కేంద్రం ఒక కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఏ విధమైన రాజకీయ ఒత్తిడి లేకుండా సహకార వ్యవస్థ వనరులను పెంచేలా కృషి చేయాలని కోరారు. సహకార వ్యవస్థలో వ్యవసాయ ఉత్పత్తులు పెంచేవిధంగా కొత్త పథకాల ద్వారా సంస్థల బలోపేతానికి కృషి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం కొత్త పథకాలతో సహకార రంగాన్ని దేశీయ స్థాయిలో ఒక డేటా బేస్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీనిలో 2 లక్షల 64 వేల సహకార సంఘాలు నమోదైనట్లు తెలిపారు. కేంద్ర బడ్జెట్‌లో సహకార రంగం బలోపేతానికి రూ.1లక్ష 67 వేల కోట్లను కేటాయించినట్లు తెలిపారు. దేశం మొత్తం 2 లక్షల మల్టీ పర్పస్ సొసైటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సహకార శాఖాధికారి కేసీహెచ్ అప్పారావు, డివిజన్‌లో వివిధ సొసైటీల కార్యదర్శులు, అధ్యక్షులు పాల్గొన్నారు.

18న తణుకులో సామాజిక సాధికార బస్సు యాత్ర

మంత్రి కారుమూరి వెల్లడి



తణుకు అర్బన్: సామాజిక సాధికార బస్సు యాత్రను తణుకులో ఈనెల 18వ తేదీన నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు తెలిపారు. తణుకు మున్సిపల్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన వైఎస్సార్ సీపీ నియోజకవర్గ స్థాయి శ్రేణుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బస్సు యాత్రను విజయవంతం చేసేందుకు నియోజకవర్గస్థాయిలోని తణుకు పట్టణం, తణుకు, ఇరగవరం, అత్తిలి మండలాలకు సంబంధించిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభిమానులు కృషి చేయాలని కోరారు. రాష్ట్రపతి రోడ్డులోని నరేంద్ర సెంటర్‌కు సమీపంలో నిర్వహించే ఈ కార్యక్రమం మధ్యాహ్నం సుమారుగా 3 గంటలకు ఉంటుందని చెప్పారు. పార్టీ శ్రేణులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యే ఈ కార్యక్రమంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పార్టీ నాయకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ గుబ్బల తమ్మయ్య, తణుకు నియోజకవర్గ పరిశీలకులు యోగేంద్రబాబు, జక్కంశెట్టి సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి



మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి కె.ప్రకాష్‌బాబు

తాడేపల్లిగూడెం (టీఓసీ): విద్యార్థులు క్రమశిక్షణతో ఉంటూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సీనియర్ సివిల్ జడ్జి కె.ప్రకాష్‌బాబు సూచించారు. పట్టణంలోని ఆదిత్య కళాశాలలో గురువారం నేషనల్ లీగల్ సర్వీస్ డేను తాడేపల్లిగూడెం తాలూకా లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రకాష్‌బాబు మాట్లాడుతూ బలహీన వర్గాలకు ఉచిత న్యాయ సేవలను అందించేందుకు, చట్టాలపై విద్యార్థి దశ నుంచే అవగాహన పెంచేందుకు జాతీయ న్యాయ సేవా దినోత్సవం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థి దశలో అనేక సమస్యలు ఉత్పన్నమవుతాయని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు చెప్పలేని పరిస్థితులు ఉంటాయని అనేక సమస్యలపై అవగాహన ఎంతో అవసరం అన్నారు. ఈ సందర్భంగా దేశంలో జరుగుతున్న అనేక పరిణామాలు, మాదక ద్రవ్యాల వినియోగం నివారించేందుకు అవగాహన, మహిళలపై వేధింపులు, కిడ్నాప్‌లు, ర్యాగింగ్‌లు, మానసిక, శారీరక హింస, లైగింక వేధింపులు, న్యాయం పొందడానికి అవసరమైన సంస్థలు తదితర అనేక విషయాలను ప్రస్తావించారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.సూర్యకిరణ్‌శ్రీ, సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఇ.అన్నామణి, ఆదిత్య ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడారు. కళాశాల సిబ్బంది, విద్యార్థులు హాజరైయారు.

పెన్షనర్లు విధిగా లైఫ్ సర్టిఫికెట్లు దాఖలు చేసుకోండి

తాడేపల్లిగూడెం (టీఓసీ): రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్, ఫ్యామిలీ పెన్షనర్స్ విధిగా లైఫ్ సర్టిఫికెట్స్‌ను రాబోవు 2024 జనవరి 1వ తేదీ నుంచి ఫిబ్రవరి 29వ తేదీ వరకు దాఖలు చేసుకోవాలని పెన్షనర్స్ సంఘం అధ్యక్షులు బి.హరికుమార్ వెల్లడించారు. పట్టణంలోని విశ్రాంత భవనంలో గురువారం జరిగిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెన్షన్స్‌ను 1వ తేదీని చెల్లించాలని, డీఆర్ బకాయిలను విడుదల చేయాలని తదితర ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరారు. దాసం నాగేశ్వరరావు, బాలకృష్ణ, కోటి వీరారావు, గరికపాటి సుబ్రమ్మణ్యశర్మ, ముస్తాఫా పాల్గొన్నారు.

రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలి

తాడేపల్లిగూడెం అర్బన్: రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే 2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, తాడేపల్లిగూడెం ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ కోరారు. స్థానిక కడకట్ల రెండో ఫ్లైఓవర్ సమీపంలో జగనన్న సంక్షేమ పథకాల పేర్లతో ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ గురువారం ఆవిష్కరించారు. అనంతరం ఆయా వార్డుల్లోని ఇన్‌చార్జుల ఆధ్వర్యంలో జగనన్న పథకాల ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి జగన్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. మున్సిపల్ కమిషన్ అనపర్తి శామ్యూల్, కొలుకులూరి ధర్మరాజు, గుండుబోగుల నాగు, కర్రి భాస్కరరావు, బోశం రామలక్ష్మి, మారిశెట్టి రమణ తదితరులు పాల్గొన్నారు.

పేదింటి బిడ్డలకు ఉన్నత చదువులు

తణుకు అర్బన్: ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే.. పేదింటి బిడ్డలు ఉన్నత చదువులు, సంక్షేమ, అభివృద్ధి పథకాలు అందాలన్నా ముఖ్యమంత్రిగా మరల జగనే రావాలంటూ రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. తణుకు మునిసిపల్ కార్యాలయ ఆవరణలో జరిగిన కార్యక్రమానికి మంత్రి కారుమూరి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డిని మరపించేలా ఆయన తనయుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా విప్లవాత్మక పాలన అందిస్తున్నారని స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్ మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బావుండాలంటే జగనే మళ్లా సీఎంగా రావాలని అన్నారు. రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ గుబ్బల తమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ జగన్‌ను ఎన్నుకోవాలి

తాడేపల్లిగూడెం రూరల్: రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎంగా తిరిగి ఎన్నుకోవాలని ఏఎంసీ చైర్మన్ ముప్పిడి సంపత్‌కుమార్ అన్నారు. గురువారం మండలంలోని పెద తాడేపల్లి గ్రామంలో 'వై ఏపీ నీడ్స్ జగన్'.. కార్యక్రమాన్ని నిర్వహించారు. జెడ్పీటీసీ ముత్యాల ఆంజనేయులు మాట్లాడుతూ గత నాలుగున్నరేళ్ళుగా రాష్ట్ర ప్రజల సంక్షేమానికి సీఎం జగన్ ఎంతగానో కృషి చేశారన్నారు. ఎంపీపీ పానుకుమాటి శేషులత, సొసైటీ చైర్మన్లు పరిమి తులసీదాస్, జడ్డు హరిబాబు, చిక్కాల సత్యనారాయణ, గుమ్మళ్ల తాతారావు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు వెలిశెట్టి నరేంద్ర కుమార్, ఈవోపీఆర్‌డీ ఎం.వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి టి.రవిచంద్ర, సచివాలయ కన్వీనర్ కారింకి వీర్రాజు, నాయకులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోవాలి



మందుల కిట్లు అందజేస్తున్న ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

తాడేపల్లిగూడెం అర్బన్ : జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను సద్వినియోగం చేసుకుని ఆరోగ్యవంతులుగా జీవించాలని ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ ఆకాంక్షించారు. స్థానిక యాగర్లపల్లి అర్బన్ హెల్త్ సెంటర్ (యూహెచ్‌సీ)లో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని గురువారం నిర్వహించారు. సురక్ష శిబిరం వద్దకు శస్త్ర పరీక్షలు, చికిత్సలకు వచ్చిన ప్రజలకు ఓపీ కార్డులను ఉప ముఖ్యమంత్రి కొట్టు చేతుల మీదుగా అందజేశారు. మంత్రి కొట్టు మహిళలతో మాట్లాడుతూ శిబిరం వద్ద ఏర్పాట్లుపై ఆరా తీశారు. చికిత్స అవసరమైన వారికి ఉచితంగా అందిస్తున్న మందులను క్రమం తప్పకుండా వేసుకుని తమకు కలిగిన ఆరోగ్య ఇబ్బందులను తొలగించుకోవాలని సూచనలు చేశారు. యాగర్లపల్లి యూహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ అమృత పరీక్షల విభాగాలను పర్యవేక్షించారు. కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ డాక్టర్ అనపర్తి శామ్యూల్ ఆధ్వర్యాన నిర్వహించారు.

అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ఇరగవరం: మండలంలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ సహాయకురాలి పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తణుకు ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారిణి ఎంబీఎస్ ప్రమోదిని కుమారి గురువారం తెలిపారు. రేలంగి-4 బీసీ ఏ, సూరంపూడి-2 ఒపెన్ కాంపిటీషన్, కె.ఇల్లిందలపర్రు బీసీ ఏ పోస్టులు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. స్థానికులైన మహిళలు మాత్రమే అర్హులు, వయస్సు జూలై 2023 నాటికి 21 సంవత్సరాలు నిండి 35 సంవత్సరాలలోపు ఉండాలి. 10వ తరగతి ఉత్తీర్ణులై, ఈడబ్ల్యూఎస్ వారు స్థానిక తహసీల్దార్‌తో ధృవీకరణ పత్రం పొందాలి. అతి తక్కువ అంగవైకల్యం కలిగిన వారిని మాత్రమే పరిశీలిస్తారు. అర్హులైన అభ్యర్థులు ఈనెల 6వ తేదీ నుంచి 16వ తేదీ సాయంత్రం 5గంటలలోపు తణుకు ఐసీడీఎస్ కార్యాలయంలో సంబంధిత ధృవపత్రాలతో నమోదు చేయించుకోవాలని సూచించారు.

న్యాయ విజ్ఞాన సదస్సు

తణుకు అర్బన్: కక్షిదారులకు అవసరమని కోరితే ఉచిత న్యాయ సహాయం అందచేసేందుకు కోర్టులు సిద్ధంగా ఉంటాయని మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, నాల్గవ అదనపు జిల్లా జడ్జి డి.సత్యవతి తెలిపారు. న్యాయ సేవా దినోత్సవం సందర్భంగా తణుకు కోర్టు హాలులో గురువారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగిఉండాలని సూచించారు. అనంతరం ఉచిత న్యాయ సహాయం, న్యాయసేవల చట్టం, ప్రీలిటిగేషన్ కేసులు, లోక్ అదాలత్ ప్రాముఖ్యతలను వివరించారు. సదస్సులో సీనియర్ సివిల్ జడ్జి కె.కృష్ణ సత్యలత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పి.సాయిరాం, ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి పీవీఎన్ రంజిత్ కుమార్, స్పెషల్ మేజిస్ట్రేట్ పీఎస్‌పీ చిరంజీవిరావు, బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సూరంపూడి కామేష్, కేవీవీ సత్యనారాయణమూర్తి, ఉపాధ్యక్షులు సీహెచ్ నాగేశ్వరరావు, న్యాయవాదులు పాల్గొన్నారు.

దళితులపై దాడులను ప్రతి ఒక్కరూ ఖండించాలి

తాడేపల్లిగూడెం (టీఓసీ): దళితులపై దాడులను ప్రతి ఒక్కరూ ఖండించాలని డీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జేవీ ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి కరవధి సుబ్బారావులు అన్నారు. దళిత హక్కుల పోరాట సమితి జిల్లా సదస్సు సమావేశం గురువారం పట్టణంలోని కపర్ది భవనంలో జరిగింది. కళింగ లక్ష్మణరావు అధ్యక్షత వహించారు. వక్తలు మాట్లాడుతూ రాజకీయాల్లో మతతత్వం ఉండకూడదని తెలిపారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం అదే తీరును అవలంబిస్తుందని విమర్శించారు. దళితులకే రిజర్వేషన్లు కాదు, బీసీ, మైనార్టీలకు సామాజిక న్యాయం కల్పించాలని తెలిపారు. దళితులపై దాడులను అరికట్టాలని పిలుపునిచ్చారు. సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు, కేఎన్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు మెరిపో జాన్ రాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి టి.అప్పలస్వామి, నాయకులు తాడికొండ శ్రీనివాసరావు, ఉల్లింకుల జయకృష్ణ, కంకట రత్నకుమార్, మురళీ, ఫ్రాన్సిస్, వెంకట్రావు, పి.ఆనందరావు, సుబ్బారావు పట్టణ, మండల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల పిల్లలకు బోధనా సామగ్రి అందజేత

తాడేపల్లిగూడెం (టీఓసీ): పట్టణంలోని భవిత దివ్యాంగుల కేంద్రంలో గురువారం దివ్యాంగుల పిల్లలకు విశ్రాంత ఉపాధ్యాయులు వెంకటాచలం, దాతలు సూరిబాబు, శ్రీనుబాబు, కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో బోధన సామాగ్రి, అన్నదానం చేశారు. వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దివ్యాంగుల పిల్లలను ఆదరించాలని. విద్యకు సహకరించాలని కోరారు. ప్రత్యేక ఉపాధ్యాయులు ఎస్‌కే బాలీశ్వరయ్య, ఎం.చంద్రకుమారి, దివ్యాంగుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

తాడేపల్లిగూడెం (టీఓసీ): ఏపీఎస్ఆర్టీసీ తాడేపల్లిగూడెం డిపో పరిధిలో ఈనెల 10వ తేదీ శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు డయల్ యువర్ డీఎం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ యేలూరి సత్యనారాయణ మూర్తి వెల్లడించారు. ఫోన్ నెంబర్ 99592 25488 కాల్ చేసి ఆర్టీసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బస్సులు, ప్రయాణీకులకు ఎదురువుతున్న సమస్యలు, బస్సుల సమయపాలన, ఆధ్యాత్మిక, ఆహ్లాదకరమైన యాత్రలు, కార్గో సేవలపై ప్రజలు సలహాలు, సూచనలు అందించాలని, ఆయా ఫిర్యాదులు ఫోన్‌లో తెలియజేయాలని కోరారు.

రాష్ట్రస్థాయి బహుమతిపై హర్షం

ఉండి: చెరుకువాడ గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు, సాహితీవేత్త గాదిరాజు రంగరాజు రచించిన కథకు రాష్ట్ర స్థాయి బహుమ తి లభించడం హర్షణీయమని ఎంపీపీ ఇందు కూరి శ్రీహరినారాయణరాజు అన్నారు. దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని సుమతి మాసపత్రిక ఆధ్వర్యంలో నిర్వహించిన ఆన్‌లైన్ కథల పోటీలకు రంగరాజు రచించిన వ్యామో హం కథకు బహుమతి రావడం మండల ప్రజలందరికీ గర్వకారణమని పేర్కొన్నారు.